ప్రజాశక్తి

శనివారం 17 జూన్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నిప్పుల కుంపటి!

- భారీగా పెరిగిన వడగాల్పులు
- రుతుపవనాల జాడలేక అల్లాడుతున్న ప్రజలు
- మరో మూడ్రోజులు కొనసాగనున్న తీవ్రమైన వేడిగాలులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

నైరుతీ రుతుపవనాలు ముఖం చాటేయడంతో గుంటూరు, పల్నాడులో సూరిడు నిప్పులు చెరుగుతున్నాడు. వడగాల్పులు మరింత పెరిగాయి. వేసవి తీవ్రతతో ప్రజలు అల్లాడుతున్నారు. గుంటూరు జిల్లాలో 17 మండలాలు, పల్నాడు జిల్లాలోని 24 మండలాల్లో శుక్రవారం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గుంటూరు జిల్లా పరిధిలో 13 మండలాల్లో 44 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రత నమోదు కాగా మిగతా నాలుగు మండలాల్లో 43 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రత నమోదైంది.

ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రహదారులపై ప్రయాణం చేయాలంటే నరకయాతనగా ఉందని ప్రజలు వాపోతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు తీవ్రమైన వడగాల్పులు వీచాయి. ఏటా జూన్ రెండో వారం కన్నా నైరుతీ రుతుపవనాలు ఉమ్మడి జిల్లాలోకి ప్రవేశించేవి. ఇప్పటికే అడపాదడపా వర్షాలుపడేవి. వాతావరణం చల్లబడేది. కానీ ఈఏడాది పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. జూన్ మూడో వారంలోకి ప్రవేశించినా ఇంతవరకు రుతుపవనాల జాడలేదు. ఏప్రిల్ 29 నుంచి మే 9వ తేదీ వరకు అకాలవర్షాలు కురిశాయి. ఆ తరువాత మళ్లీ వర్షాలు కురవలేదు. ప్రధానంగా 15 రోజులుగా వర్షాల జాడలేకపోగా ఎండల తీవ్రత పెరిగింది. ఎండల తాకిడికి ప్రజలు పగటి సమయంలో ఇళ్ల నుంచి బయటకు రావడానికి హడలెత్తిపోతున్నారు. బయటకు వెళ్లిన వారు వడగాల్పుల భారీన పడి ఇళ్లకు చేరేసరికి డీలాపడుతున్నారు. కొంతమంది తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. హెల్మెట్, ముఖానికి ఖర్చీఫ్, టోపీ ధరిస్తున్నారు. చెవులకు, తలకు వస్త్రాలు కట్టుకుని ప్రయాణాలు చేస్తున్నారు. గతేడాది జూన్ రెండోవారంలో వేసవి తీక్రత కొంత వరకు తగ్గిందని, ఈ ఏడాది రుతుపవనాలు రాకపోవడంతో మరింత పెరిగిందని అధికారులు చెబుతున్నారు.

పట్టణ ప్రాంతాలే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా వీధుల్లో పగటి పూట జనసంచారం తగ్గింది. వేడిగాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వేడిగాలుల తీవ్రతకు వృద్ధులు, మహిళలు, పిల్లలు అల్లాడిపోతున్నారు. వేడి తీవ్రతకు ఇళ్లల్లో కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది. ఏసీలు, కూలర్లు వినియోగించే వారు కొంత మేరకు వేడి తీవ్రత నుంచి ఉపశమనం పొందుతున్నా మిగతా వారు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి సేద తీరేందుకు కనీస నీడ కరువైంది. గుంటూరుతో పాటు ప్రదాన పట్టణాల్లో నిలబడేందుకు కనీసం చెట్లు కూడా లేకుండాపోయాయి. రహదారుల విస్తరణ, బ్యూటిఫికేషన్ పేరుతో భారీ చెట్లను తొలగించడం వల్ల వేసవి తీవ్రతకు నీడలేక ప్రజలు ఇబ్బందులు వర్ణనా తీతంగాఉన్నాయి. సాయంత్రం ఐదు గంటల తరువాత బయటకు వచ్చిన

2లో

విద్యార్థి హత్య కలకలం

- గుంటూరు ఆస్పత్రి వద్ద బిసి సంఘాల నిరసన
- బాధిత కుటుంబానికి టిడిపి నాయకుల పరామర్శ
- మృతదేహం తరలించకుండా అడ్డుకున్న నేతలు

2లో

మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

5లో

30న విజయవాడలో రైతుల సమస్యలపై మహాధర్నా

జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకుల పిలుపు

రక్తదానం చేస్తున్న ఏపూరి గోపాలరావు, ఎస్.ఆంజనేయులు నాయక్

రక్తదానానికి అందరూ ముందుకు రావాలి

పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ గుంటూరు విజయ్‌కుమార్

విజ్ఞానకేంద్రం, సిఐటియు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రపంచ రక్తదాన వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని నిమ్మతోటలోని పల్నాడు బ్లడ్‌సెంటర్‌లో సిఐటియు, పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని పల్నాడు జిల్లా సహాయ కార్మిక కమిషనర్ ధనలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయనాయక్ అధ్యక్షత వహించగా సహాయ కార్మిక కమిషనర్ మాట్లాడుతూ శిబిరం నిర్వహణను అభినందించారు. పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ బోర్డు చైర్మన్

2లో

మద్యం దొరకకున్నా కేసు ఎందుకు?

సెబ్ కార్యాలయం ఎదుట నిందితుల బంధువుల ఆందోళన - వారిపైనా కేసు

4లో

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ, నాయకులు

శంకుస్థాపనలు కాదు.. పనులు చేయండి..

- వరికపూడిశెల పనులు ఇప్పటికైనా చేపట్టండి
- ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, రైతు, ప్రజా సంఘాలు
- పల్నాడు జిల్లా కలెక్టర్‌కు వినతి
- జలవనరు శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్తానన్న కలెక్టర్

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు ప్రజల చిరకాల స్వప్నమైన వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు, గిరిజన, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌ను కలెక్టరేట్‌లో శుక్రవారం కలిసి వినతిపత్రం ఇచ్చి పరిస్థితిని వివరించారు. జలవరుల ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిబూషన్ దృష్టికి తీసుకువెళ్లి పనులు ప్రారంభమయ్యేలా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ చెప్పారు. అనంతరం విలేకర్లతో ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును పాలకపార్టీలు తమ రాజకీయానికే వాడుకుంటున్నాయని, ఇప్పటికీ ఎన్నో ప్రభుత్వాలు మారినా పనులు మాత్రం చేపట్టలేదని అన్నారు. ఈ ప్రాజెక్టుకు

2లో

ఉపాధి హామీ పనులపై కలెక్టర్ సమీక్ష

వివరాలు సరిగా ఇవ్వని కొల్లిపర ఇన్‌ఛార్జి ఎపిఒపై చర్యలకు ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఉపాధి హామీ పనులను నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా ఎంపిడిఒలు, ఎపిఒలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. ఉపాధి హామీ పనులు, జల జీవన్ మిషన్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణంపై ఎంపిడిఒలు, ఏపీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో శుక్రవారం కలక్టరేట్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాబ్ కార్డు వున్న ప్రతి ఒక్కరికీ వంద రోజులు పనులు కల్పించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. పనుల నిర్వహణలో వెనుకబడిన మండలాలపై డ్వామా అధికారులు, ఎంపిడిఒలు ప్రత్యేక దృష్టి పెట్టి ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొల్లిపర ఇన్‌ఛార్జి ఏపీఓ పనుల నిర్వహణపై సరైన వివరణ ఇవ్వకపోవడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి చర్యలు తీసుకోవాలని డ్వామ పీడీని

2లో

మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

రక్తదానానికి అందరూ ముందుకు రావాలి

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాన దినోత్సవాలు, వారోత్సవాలకు సంబంధం లేకుండా రక్తదాన కార్యక్రమం నిరంతర ప్రక్రియలా భావించాలని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ విధిగా రక్తదానం చేయాలని కోరారు. బ్లడ్ సెంటర్ నిర్వాహకులు కుర్రా జనకిరామయ్య మాట్లాడుతూ డయాలసిస్, వివిధ ఆపరేషన్‌లు, ప్రమాదాల సందర్భంలో రోగులను, క్షతగాత్రులను ప్రాణాపాయం నుండి కాపాడాలంటే ప్రతి ఒక్కరూ రక్త దానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. రక్తదానం చేస్తే నీరసం వస్తుందని,

రక్తదానం చేస్తున్న అనుముల లక్ష్మీశ్వర్‌రెడ్డి

ఏదో అవుతుందనే అపోహలను వీడాలని సూచించారు. రక్తదానం వల్ల శరీరంలో కొత్తగా రక్తం తయారవుతుందని తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, సిఐటియు జిల్లా కోశాధికారి డి.శివకుమారి, సహాయ కార్యదర్శి జి.మల్లేశ్వరి, టి.శ్రీనివాసరావు, బి.మహేష్, శ్రీనివాసరావు, సిలార్ మసూద్, మస్తాన్‌రెడ్డి, ఎం.రంగారావు, ఆంజనేయరాజు, సాయికుమార్ పాల్గొన్నారు.

నిప్పుల కుంపటి!

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు ఐస్ క్రీమ్‌లు, కూల్‌డ్రింక్స్, మజ్జిగ ప్యాకెట్లు, కొబ్బరిబొండాలకు ఆసక్తి చూపుతున్నారు.

మరో మూడు రోజుల పాటు వడగాల్పులు కొనసాగుతాయని సోమవారం తరువాత వాతావరణంలో మార్పు రావచ్చునని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. 19వ తేదీ తరువాత నైరుతీ రుతుపవనాలు క్రమంగా బలపడవచ్చునని చెబుతున్నారు. వేసవి తీవ్రతతో మళ్లీ విద్యుత్ వినియోగం పెరగడం, విద్యుత్ పరికరాలు దెబ్బతిని పలు మార్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గుతోందని అధికార వర్గాలు తెలిపాయి.

ఉపాధి హామీ పనులపై కలెక్టర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. అమృత్ సరోవర్ పథకంలో మంజూరు చేసిన పనులను నూరు శాతం వెంటనే పూర్తి చేయాలని, గతంలో పూర్తయిన పనుల నిర్వహణ సక్రమంగా చేయాలని అన్నారు. ఉపాధి హామీ ద్వారా ఉద్యాన పంటల ప్రోత్సాహానికి సంబంధించి జిల్లాలో 200 ఎకరాల్లో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జల జీవన్ మిషన్ పనులను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ కె.చంద్రశేఖర్‌రావు, డ్వామా పీడీ యుగంధర్ కుమార్, పంచాయితీ రాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ సురేశ్ పాల్గొన్నారు.

నేడు 'నగ్నముని విలోమ కథలు' గ్రంధావిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి: స్థానిక నందులపేట కవిరాజాపార్కులోని సీనియర్ సిటిజన్స్ భవనంలో శనివారం సాయంత్రం ఆరు గంటలకు 'నగ్నముని విలోమ కథలు' గ్రంధావిష్కరణ సభ జరుగుతుందని నిర్వాహక సంస్థ తెనాలి ప్రచురణలు శుక్రవారం తెలిపింది. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో డాక్టర్ కొత్త శివరామకృష్ణ ప్రసాద్ గ్రంధావిష్కరణ చేస్తారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్త శివరామకృష్ణప్రసాద్, డాక్టర్ డి.శారదకు ఆత్మీయ సత్కారం నిర్వహించనున్నట్లు తెలిపారు.

విద్యార్థి హత్య కలకలం

- గుంటూరు ఆస్పత్రి వద్ద బిసి సంఘాల నిరసన
- బాధిత కుటుంబానికి టిడిపి నాయకుల పరామర్శ
- మృతదేహం తరలించకుండా అడ్డుకున్న నేతలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం రాజోలు పంచాయతీ పరిధి ఉప్పలవారిపాలేనికి చెందిన పదవ తరగతి విద్యార్థి ఉప్పల అమర్‌నాథ్ (15)పై పెట్రోలు పోసి నిప్పంటించగా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడ్ని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అమర్‌నాథ్ స్థానిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఎప్పటిలాగే శుక్రవారం ఉదయం ట్యూషన్‌కు వెళ్లి వస్తుండగా బాలుడి స్నేహితుడు వెంకటేశ్వరరెడ్డి మరికొందరితో కలిసి అతడిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ మేరకు అమర్‌నాథ్ ఆస్పత్రిలో పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. అమర్నాథ్ కుటుంబ సభ్యులను టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, నాయకులు సిహెచ్.చిట్టిబాబు, కె.శ్రీనివాస్, వి.శ్రీనివాస్ తదితరులు పరామర్శించారు. ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం అమరనాథ్ మృతదేహాన్ని చెరుకుపల్లికి పంపేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తుండగా శుక్రవారం రాత్రి బిసి సంఘాల నాయకులు అడ్డుకున్నారు. బాధిత కుటుంబానికి పరిహారం, నిందితుల అరెస్టుపై ప్రకటనేమీ చేయకుండా మృతదేహాన్ని తరలించడానికి వీలులేదని రోడ్డుపై బైఠాయించారు. దీంతో పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మృతదేహాన్ని తరలించకుండా శవాగారంలోనే ఉంచారు. బిసి సంఘాల నాయకులు టి.నరసింహారావు, జె.శ్రీనివాసరావు, టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

సిజిజిబికి అటల్ పెన్షన్ యోజన పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్‌కి అటల్ పెన్షన్ యోజన పథకం కింద 2022-23 ఆర్థిక సంవత్సరానికి పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీ నుండి మరో అవార్డును అందుకుంది. బ్యాంకుల ప్రయత్నాలను ప్రోత్సహించడానికి, ఉత్తేజపరచడానికి, పిఎఫ్ఆర్‌డిఎ వరుస ఎపివై క్యాంపెయిన్‌లు నిర్వహిస్తుంది. ఈ క్రమంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను-'త్రీ బిగ్ బిలీవర్స్' అనే ప్రధాన క్యాంపెయిన్‌ను 15 ఫిబ్రవరి నుండి 31 మార్చి 2023 వరకు నిర్వహించింది.సిజిజిబి ఈ క్యాంపెయిన్ ప్రారంభం నుంచి చురుగా పాల్గొని నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించింది. క్యాంపెయిన్‌లో విజేతలకు బహుమతి ప్రదానోత్సవానికి శుక్రవారం చెన్నైలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎఫ్ఆర్‌డిఎ ఛైర్మన్ దీపక్ మొహంతి నుంచి సిజిజిబి ఛైర్మన్ టి.కామేశ్వరరావు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సీజీజీబీ ఛైర్మన్ మాట్లాడుతూ.. ఉద్యోగులు, బిజినెస్ కరస్పాండెంట్ల నిరంతర కషి వల్లే బ్యాంకు ఈ అవార్డును గెలుచుకుందని తెలిపారు.

త్రీటౌన్ సిఐగా రమేష్‌బాబు

ప్రజాశక్తి-తెనాలి

పట్టణ త్రీటౌన్ సిఐగా ఎస్.రమేష్‌బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన తెనాలి వచ్చారు. ఇప్పటివరకూ ఇక్కడ సిఐగా పనిచేసిన యు.శ్రీనివాసులు రేంజ్ ఐజి కార్యాలయానికి వెళ్ళారు. ప్రకాశం జిల్లాకు చెందిన రమేష్‌బాబు 1998లో రిజర్వు ఎస్‌ఐగా సెలక్టయ్యారు. 2011లో కన్వర్షన్‌లో మాచర్ల, దాచేపల్లి, కారంపూడి, యడ్లపాడు మండలాల్లో ఎస్‌ఐగా పనిచేశారు. తదుపరి నాలుగేళ్ల సిఐడి విభాగంలో పనిచేశారు. అనంతరం సిఐగా పదోన్నతి పొంది వినుకొండ టౌన్, రూరల్ సిఐగా రెండేళ్ల పనిచేశారు. సాధారణ బదిలీల్లో తెనాలి త్రీటౌన్ సిఐగా పోస్టింగ్ పొందారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోనే ఇప్పటి వరకు విధులు నిర్వహించానన్నారు. ప్రస్తుతం ఇక్కడి డిఎస్పి మార్గదర్శకాలతో, టూటౌన్, ఒన్‌టౌన్ సిఐలు, స్టేషన్ సిబ్బంది ద్వారా ఇక్కడి పరిస్థితులు అవగతం చేసుకుని పనిచేస్తానన్నారు.

వీధి కుక్కల మృతికి కారణమైన పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

ప్రజాశక్తి - నరసరావుపేట

తమ గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని సమస్యను పరిష్కరించాలని స్పందనలో ఈపూరు మండలం ముప్పాళ్ల గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామ పంచాయితీ కార్యదర్శి సిహెచ్ హైమవతిని, కుక్కలు పట్టుకునే బృందం ద్వారా తగు చర్యలు తీసుకోవాలని డిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు. అయితే, కుక్కలను పట్టుకునే బృందం అవగాహన లేమితో సుమారు 100 కుక్కలకు పంచాయితీ నిబంధనలకు విరుద్ధంగా ఇంజక్షన్లు ఇవ్వడంతో మరణించాయి. ఈ విషయంలో బాధ్యత రాహిత్యంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈపూరు మండలం ముప్పాళ్ల గ్రామ కార్యదర్శి సిహెచ్ హైమావతిని సస్పెండ్ చేసినట్లు ఈపూరు మండల విస్తరణ అధికారికి, నరసరావుపేట డివిజన్ పంచాయతీ అధికారికి షోకాజు నోటీసులు జారీ చేసినట్లు కలెక్టర్ కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. గ్రామ సర్పంచ్‌ని మందలించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కలకు అవసరమైన వాటికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు లేదా ఏ.ఆర్.వి ఇంజక్షనే వేయించాలని జిల్లా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

శంకుస్థాపనలు కాదు.. పనులు చేయండి..

(మొదటి పేజీ తరువాయి)

ఇద్దరు సిఎంలు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని జలవనరుల శాఖను జిల్లా కలెక్టర్‌ను, పల్నాడు మంత్రులను, ఎంపి, ఎమ్మెల్యేలను పల్నాడు ఎమ్మెల్యేలు స్పందించి ఆయా మండలాల పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పనులు ప్రారంభించేలా ఒత్తిడి తేవాలని కోరారు. వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే వెల్దుర్తి, బొల్లాపల్లి, దుర్గి, ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలాల్లోని లక్ష ఎకరాలకు సాగునీరు, 100 గ్రామాలకు త్రాగునీరు అందుతుందన్నారు. దుర్భిక్షంలో ఉన్న ఈ ప్రాంతమంతా కూడా శ్యామలం కావాలంటే వరికపూడిశెల ద్వారానే సాధ్యమన్నారు. ప్రాజెక్టు పర్యావరణ, వన్యప్రాణుల సంరక్షణ నుండి అనుమతులు వచ్చాయని ప్రభుత్వం చెబుతున్నా పనుల్లో జాప్యం ఎందుకున్నారు. సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ టిడిపి హయాంలో చివరి కాలంలో పాలన అనుమతులు, ఫైనాన్స్ క్లియరెన్స్ ఇచ్చినా ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. వరికపూడిశెలకు సంబంధించి చేసిన కృషిలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కొంతమేర విజయం సాధించారన్నారు. పనులు చేయాలనుకుంటే అటవీ అనుమతులు, వన్యప్రాణి సంరక్షణ అనుమతులు పెద్దగా అడ్డంకి కాదన్నారు. పనులు చేస్తూ కూడా అనుమతుల కోసం ప్రయత్నం చేయొచ్చన్నారు. విశాఖ జిల్లా మన్యం ప్రాంతాల్లో అటవీ భూముల్లో బాక్సైడ్ తవ్వకాలకు, కృష్ణపట్నం ఓడరేవు నుంచి తెలంగాణ రాష్ట్రం వరకు వేస్తున్న పెట్రోల్ పైప్‌లైన్ అటవీ భూముల్లో గుండా వెళుతుందని వాటికి వెను వెంటనే వస్తున్న అనుమతులు రైతులు ప్రజల ప్రయోజనార్ధం చేపట్టే వరికపూడిశెల నిర్మాణానికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. సాగర్ జలాశయానికి వచ్చే నీరు కడపకు వెళుతున్నా చెంతనే

కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, నాయకులు

ఉన్న మండలాలలో మాత్రం నీటి సమస్య వెంటాడుతోందన్నారు. అనంతపురం కంటే రాష్ట్రంలో అత్యంత దారుణంగా నీటి కరువు పరిస్థితులు పల్నాడులోని దుర్గి, వెల్దుర్తి, బొల్లాపల్లి, పుల్లలచెరువు మండలాలు ఎదుర్కొంటున్నయని చెప్పారు. ప్రాజెక్టు పనులు పూర్తి చేసేవరకూ దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రైతుసంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ సరిపడా నిధులు కేటాయించి తక్షణమే నిర్మాణ పనులు జరిగేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, గిరిజన సంఘం నాయకులు వి.కోటా నాయక్, రైతు సంఘం నాయకులు నాయక్, గిరిజన సంఘం నాయకులు బి.శ్రీను నాయక్, పిడిఎం సభ్యులు ఎన్.రామారావు, పికెఎస్ నాయకులు కె.ఏడుకొండలు, కెవిపిఎస్ నాయకులు జి.ప్రసాద్, జె.బ్రహ్మయ్య, కేశవరావు, సిఐటియు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.హనుమంతరెడ్డి, ఎస్.ఆంజనేయ నాయక్, సిహెచ్.కోటిరెడ్డి, ఎం.బక్కిరెడ్డి, కౌలురైతు సంఘం నాయకులు బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సెంట్రింగ్ ఐరన్ బాక్సుల అపహరణ

- మునిసిపల్ కోఆప్షన్ సభ్యుడి ఇనుప కొట్టులో చోరీ సొత్తు
- పోలీసులకు సెంట్రింగ్ నిర్వాహకుల ఫిర్యాదు

ప్రజాశక్తి-వినుకొండ

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సెంట్రింగ్ నిర్వాహకులు

అపహరణకు గురైన సెంట్రింగ్ ఐరన్ బాక్సులు వినుకొండ మునిసిపల్ కోఆప్షన్ సభ్యుడు విడతల దేవదాసుకు చెందిన పాత ఇనుప కొట్లో ఉన్నాయని, దొం గలకు, సొత్తు కొనుగోలు చేసిన దేవదాసుకు సంబంధాలు ఉన్నాయని బాధితులు వినుకొండ పోలీస్‌స్టేషన్‌లో శుక్ర వారం ఫిర్యాదు చేశారు. స్థానిక ఎన్‌ఎస్పి కాలనీలోని గురుకుల పాఠశాల వద్ద బిల్డింగ్ నిర్మాణం పనులు జరుగుతుండగా శుక్రవారం ఉదయం దొంగలు ప్రవే శించి సెంట్రింగ్ ఇనుప బాక్సులు అపహరిస్తుండగా తాను అడ్డుకునేందుకు యత్నిస్తే దాడి చేసి తీసుకువెళ్లి నట్లు నిర్వాకుడు కవలకుంట ఆంజనేయులు తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో సెంట్రింగ్ నిర్వాహకులు ఏకమై పట్టణంలో గాలించగా హనుమాన్‌నగర్‌లోని దేవదాసు పాత ఇనుప కొట్లో 17 సెంట్రింగ్ ఐరన్ బాక్సులు ఉన్నా యని సెంట్రింగ్ నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. దేవ దాసును స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు.

రెండు నెలలుగా అపహరణ

ఈ మేరకు బాధితులు మీడియాతో మాట్లాడుతూ గత రెండు నెలలుగా భవన నిర్మాణాల వద్ద సెంట్రింగ్ ఐరన్ బాక్సులు అపహరణకు గురవుతున్నట్లు చెప్పారు. ఇప్పటికీ 350 బాక్సులను దొంగల అపహరించారని ఒక్కొక్క బాక్స్ ఖరీదు రూ.1000 ఉంటుందని అన్నారు. నెల రోజుల క్రితం సెంట్రింగ్ పని చేస్తుండగా తన 200 సెంట్రింగ్ ఐరన్ బాక్సులు అపహరణకు గురైనట్లు ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పట్లపాడుకు చెందిన పేదశెట్టి అంకయ్య, రెండు నెలల క్రితం నూజెండ్ల లో పనిచేస్తుం డగా 20 ఐరన్ సెంట్రింగ్ బాక్సులు దొంగి లించారని జన్ని గురవయ్య, వారం రోజుల క్రితం శావల్యాపురంలో భవన నిర్మాణపు పనులు చేస్తుండగా 25 ఐరన్ సెంట్రింగ్ బాక్సులు అపహరణకు గురైనట్లు నిర్వాహకులు టి. కొం డలు ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రింగ్ ఐరన్ బాక్సులను అపహరిస్తున్న వారు దేవదాసుకు తెలుసని ఆ ఫిర్యాదులో ఆరోపించారు. దేవదాసే వారితో ఈ బాక్స్ లను అప హరింపజేసి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నాడని ఆరో పించారు. ఈ ఘటనపై విచారణ జరిపి సెంట్రింగ్ నిర్వా హకులకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

సెంట్రింగ్ నిర్వహణ కష్టంగా మారింది

భవన నిర్మాణ రంగంలో సెంట్రింగ్ నిర్వహణ కష్టతరంగా మారిందని, భవనాల యజ మానులు సెం ట్రింగ్ సామాన్ల రక్షణపై బాధ్యత వహించకపోవడం వల్లే దొంగతనాలు జరిగి తాము నష్టపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. యజమానుల సహకారం లేకపోతే తాము సెం ట్రింగ్ నిర్వహణ చేయలేమని, భవనాలకు సెంట్రింగ్ పని నిలిపివేసే పరిస్థితి ఉందని అన్నారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 38,361
మిర్చి ఎగుమతి	: 41,270
మిర్చి నిల్వ	: 10,571

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,000 - 23,500
నెం.5	11,000 - 21,000
273	21,500 - 21,500
341	9,500 - 21,000
4884	13,500 - 22,600
సూపర్ 10	19,500 - 23,200
నాన్ ఎసి	
తేజ	9,000 - 24,700
బడిగె	10,000 - 24,500
దేవనూరు డీలక్స్	12,000 - 21,000
తాలుకాయలు	6,000 - 14,000
ఎసి	
334	10,000 - 23,500
341	14,000 - 23,800
తేజ	13,500 - 24,500
బడిగె	20,000 - 22,000
తాలుకాయలు	10,000 - 13,500

సీజ్ చేసిన వాహనాలకు 20న వేలంపాట

ప్రజాశక్తి-బెల్లంకొండ

బెల్లంకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన ఐదు మోటార్ సైకిళ్లను ఈ నెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు బెల్లంకొండ పోలీస్ స్టేషన్‌లో వేలంపాట నిర్వ హించనున్నారు. ఆసక్తి గల వ్యక్తులు వేలం పాటలో పాల్గొనాల్సిందిగా బెల్లంకొండ మండల ఎస్సై కె.అమీర్ శుక్ర వారం తెలిపారు. నాటు సారా, తెలంగాణ మద్యం రవాణా చేసేందుకు ఈ వాహనాలను ఉపయోగించగా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

రెండు ద్విచక్ర వాహనాలు చోరీ

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలోని కంఠంరాజు కొండూరు గ్రామ శివారులోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద గురువారం రెండు ద్విచక్ర వాహనాలు చోరీకి గురైనట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం వాహన యజమానులు ఫిర్యాదు చేశారు. సేకరించిన వివరాల ప్రకారం సత్తెనపల్లి కి చెందిన పల్లపనేని రత్నబాబు కాకర్ల కృష్ణ సాయి తరుణ్ అమ్మవారి ఆలయానికి మొక్కులు చెల్లించుకునే నిమిత్తం గురువారం ఆలయానికి వచ్చారు. మొక్కులు చెల్లించుకున్న తర్వాత సాయంత్రం బయటకు వచ్చి చూడగా వారి వాహ నాలు అక్కడ లేవు. వాహనాల కోసం ఒక రోజు గాలిం చారు. ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో శు క్రవారం ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఎ.శ్రీనివాసరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దావా సమన్లు
మహారాజ శ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
O.S No: 46 / 2019

బిట్వీన్:
సిండికేట్ బ్యాంకు, మెయిన్ బ్రాంచ్, గుంటూరు, రిప్రజెంటెడ్ బై ఇట్స్, ముఖ్య నిర్వహణ అధికారి ...వాది
ఎదిరి
జెట్టి వెంకట రమణ వగైరా ...... ప్రతివాదులు
To,
D-1: జెట్టి వెంకట రమణ, తండ్రి.కృష్ణమూర్తి, నివాసం.డోర్ నెంబరు:9-5-17, 4వ లైను రైలుపేట, గుంటూరు(సిటి & జిల్లా).

పై నెంబరు దావాలో 1 వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి అనేక సార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు Substitute Service ద్వారా మీ సమను/నోటీసు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:19-06-2023 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:19-06-2023

కొల్లా శరత్ బాబు,
వాది తరపు అడ్వకేట్, ఫ్లాట్ నెం:002,
గ్రౌండ్ ఫ్లోర్, కొమరనేని గెలాక్సీ,
యస్.వి.యన్.కాలనీ 7వ లైను,
గుంటూరు,సెల్: 94410 77420

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No:685/2020 in TOP No:487/2020

బిట్వీన్:-
పి. చలమారెడ్డి వగైరాలు ....పిటీషనర్లు
మరియు
డి. విజయకుమారి వగైరాలు ....రెస్పాండెంట్లు
టు,
ఆర్-2: అన్నపురెడ్డి సుష్మా, భర్త శివ రెడ్డి, డోర్ నెంబర్ 1/81 మల్లంపూడి గ్రామము, నూతక్కి పోస్టు, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా.

ఈ నంబరు ఓ.పి.ను ట్రాన్స్ఫర్ నిమిత్తం 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, గుంటూరు కోర్టు లోని ఓ.యస్.నెం:614/2020ను కనెక్ట్ డ్ మేటర్ గల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గుంటూరు లో గల కోర్టులోని ఓ.యస్.నెం: 120/2018 లోనికి ట్రాన్స్ఫర్ కోరుతూ పిటిషనర్స్ దాఖలు చేయగా మరియు ఐ.ఎ.నెం:685/2020 స్టే నిమిత్తము దాఖలు చేయగా కోర్టు వారు 2వ రెస్పాండెంటుకు పేపరు ప్రకటన ద్వారా పంపించమని ఆదేశించినారు కనుక తెలియ జేయడమైనది. వాయిదా నాడు ది:19-06-2023 న పై కోర్టు వారి యెదుట ఉ.గం. 10:00 ని.లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది:19-06-2023.

ఏ.ఆర్.శ్రీనివాస్ మూర్తి,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
గుంటూరు.

IN THE COURT OF THE JUDGE FAMILY COURT CUM III ADDITIONAL DISTRICT JUDGE AT NALGONDA
E.P. NO. 270 OF 2021
IN
O.S.NO. 210 OF 2019

Between:-
Velagapudi Chandra Shekar Rao. **....D.Hr/Plaintiff.**
AND
Velagapudi Sambasiva Rao. **.....J.Dr/Defendant.**

To:
Velagapudi Sambasiva Rao, S/o. Ramaiah, Aged about: 64 years, Occ: Rtd. Employee (Electricity Department), R/o. C/o. Kuntamukkala Venkata Sathyanarayan, Venkatapalem village of Thulluru Mandal, Guntur Dist., A.P.

Whereas the above named D.Hr/plaintiff has filed the above E.P. for recovery of decretal amount by way of attachment and sale of schedule mentioned immovable property and the said E.P. is posted to 21-07-2023 for your appearance. Therefore, you are hereby summoned to appear before the above court in person or through an Advocate on 21-07-2023 at 10.30 A.M. to answer the E.P., otherwise, it will be heard and decided in your absence.
Nalgonda.
Dt.16-06-2023

//BY ORDER OF THE COURT//
Sd/-
Katta Anantha Reddy
Advocate,
H.No.8-1-723/1, Road No.3, RTC Colony, Nalgonda (T.S)
Cell : 94401 02084, 08682 224686

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో..
O.S NO. 380/2022

బిట్వీన్
పడాల శివారెడ్డి.... వాది.
V/S
మొండితోక పిచ్చయ్య ... ప్రతివాది.
TO,
మొండితోక పిచ్చయ్య S/o రామయ్య ఆటో డ్రైవర్, డోర్ నెంబర్ 13-1-295 ఆర్.సి.యం ప్రైమరీ స్కూల్ పక్కన, మేరీప్రియనగర్, మాదిగపల్లి, గోరంట్ల గ్రామం,గుంటూరు రూరల్ మండలం,మరియు జిల్లా.

పై నెంబర్ లో ప్రతివాది 30-08-2011 వ తేదీన రూ ఒక 1 లక్ష రోఖం అప్పుగా తీసుకొని ఒక 100 కు ఏడాదికి 24 శాతం చొప్పున చక్రవడ్డీ చెల్లించేలా 30-08-2011వ తేదీన ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్థిని తాకట్టు పెట్టి అదే రోజున రిజిస్టర్ అస్వాదీనపు తాకట్టు దస్తావేజు వ్రాయించి ఉన్నాడు. సదరు బాకిని చెల్లించమని ఎన్నిసార్లు అడిగినను చెల్లించనందున మా క్లైంట్ నీపై వడ్డీతో సహా రూ 9,33,034 లకు దర్మిలా వడ్డీతో సహా దావా దాఖలు చేసి ఉన్నాడు. సదరు దావాలో నీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సబ్స్ క్యూట్ సర్వీస్ ద్వారా పేపర్ ప్రకటన ద్వారా మీ నోటీస్ నిమిత్తం 11-07-2023 వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా రోజున ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల ఎక్స్ పార్టీ చేసి మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
కోర్టువారి ఉత్తర్వులతో వాయిదా..
ది. 11-07-2023.

షెడ్యూలు:- పాత గుంటూరు, ప్రస్తుతం పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం దాసరిపాలెం శివారు రామిరెడ్డి పాలెం గ్రామంలోని ఆస్తి వివరాలు డి.నెం 419/బి1.యం. 0.56 సెంట్ల భూమికి హద్దులు.
తూర్పు:- మొండితోక అనసూర్యమ్మ భూమి.
దక్షిణం:- మాదినీడి పెదకోటయ్య భూమి.
పడమర:- లంకా సాంబశివరావు మరియు జుజ్జురి పుల్లయ్య భూమి.
ఉత్తరం:- వీర్ల వెంకటేశ్వర్లు భూమి.

ఇట్లు.
ఎం.ప్రతాప్ రెడ్డి, వాది తరపు న్యాయవాది
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE, NARASARAOPET, CREDITOR IP 38/2023

Between :
Turumella Padmavati ... Petitioner
Vs
Kota Rajya Lakshmi and others ... Respondents

1. Kota Rajyalakshmi W/o Bala Krishna, R/o D.No. 28-149, Near Satyasai Temple, Kothapet, Vinukonda Town, Palnadu District.
2. Desu Sai Sasikanth, S/o Sai Srinivasa Rao, R/o D.No. 2-99, Main Bazaar, Vinukonda Town and Mandal, Palnadu Dist
3. Atchutha Pushpa Latha W/o Prathap Kumar, R/o D.No. 27-7, R/o Vinukonda Town and mandal, Palnadu Dist.
4.SunkaraSambasiva Rao, s/o Nagewara Rao, R/o D.No. 8-12-15/1, Nehru Nagar, 9/2 lane, Kothapet, Guntur Town, Guntur Dist.
5.Sri Vasavi Kirana Marchants Association, Vinukonda, Rep by its President Sri K.Balakrishna Rao, R/o D.No. 28-149, Kothapet, Vinukonda Town, Palnadu Dist.
6. Official Receiver, Districtrict Court Compound, Guntur .

సదరు పై నెంబరు క్రెడిటార్ ఐ.పి.లో 1వ ప్రతివాదిని ఇన్‌సాల్వెంట్‌గా ప్రకటించమని పిటీషనర్ ఐ.పి. దాఖలు చేసియున్నారు. అలాగే 2, టు 5 ప్రతివాదులు మొదటి ప్రతివాది దగ్గర నుండి జరిపిన లావాదేవీలు కూడా చెల్లవని వీరు అందరూ కలిసి మొదటి ప్రతివాది యొక్క బాకీదారులకు చెల్లించవలసిన బాకీ సొమ్మును చెల్లించకుండా మొదటి ప్రతివాది ఆస్తులను 2 టు 5 ప్రతివాదులతో కలిసి మొదటి ప్రతివాది అక్రమ దస్తావేజులను తయారు చేశారని అవి చెల్లవని శ్రీ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, నరసరావుపేట నందు పై నెంబరు ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి.లో మొదటి ప్రతివాదిని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయుటకు ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ఐ.పి.లో చూపబడిన రెస్పాండెంట్స్ కాకుండా ఇతరులు ఎవరైనా వున్న యెడల శ్రీ కోర్టువారి ఎదుట ది. 18-7-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఈ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ యందు పరోక్షంగా తీర్మానించబడును.
వాయిదా: 18-7-2023
(శ్రీ కోర్టువారి అనుమతితో)

ఇట్లు
కె.గోపీనాథ్,
ఎం.హరిణ్‌కుమార్,
అడ్వకేట్స్,
నరసరావుపేట,
సెల్ : 9000727483

పబ్లిక్ నోటీసు
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. ABC-CS/006/2015,
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABCCS, C/o yadavalli Vari Satram, Beside Modern Theatre, Kothapeta, Guntur, Guntur (D), A.P-522201 Ph : 0863-2958557

ఈ ప్రకటనలోని వారి తాలూకా ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి పై సొసైటీ నందు తనఖా పెట్టి, సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జిమెంట్ ద్వారా బ్యాంకుకు తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

వ.నెం.	పేరు	స్థిరాస్తి వివరములు
1.	Mr. Vavilala Hanumantaraya Sastry, S/o:-Vavilala Guru Murthy, GLno : 41587, Mobile No.9000181942; M/s.Vavilala V Sai Srivalli Prasannam, D/o Vavilala Hanumantaraya Sastry, GLno:-86267, Mobile No. 7842628480; M/s.Vavilala Sai Phani Guru Suprya, D/o:-Vavilala Hanumantaraya Sastry, GLno:-85378, Mobile No:9515168251	An extent of of 216.672 sq. Yards of Site along with RCC roofed Building situated at Old Survey no- DNo.426/A, T.S.No.1769, old ward no.4, New ward No.9, Near Door no.11-13-9/4, Assessment No:-108, New Assessment No.1024022370, old post office road, Ramireddypeta, Narsaraopet Muncipality, New Palnadu (old) Guntur District AP-522601. Value : Rs.82.62 lacs

Guntur
Dt. 16/06/2023

Sd/- DVS PAVAN KUMAR
Branch Manager

ప్రతిభా పురస్కారాలతో విద్యార్థులు

ప్రతిభకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - ఈపూరు

చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రభుత్వం ప్రతిభా పురస్కారాలతో సత్కరించటం హర్షించదగ్గ విషయమని సర్పంచ్ కోపల దేవరాజు అన్నారు. మండలంలోని కొచ్చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వై.లక్ష్మి ప్రసూన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశసా పత్రాలు అందిస్తున్న హెచ్ఎం

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని 75 త్యాళ్లూరులో జిల్లా ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. ప్రథమస్థానంలో నిలిచిన అన్నపురెడ్డి ప్రవీణ్ కుమార్‌రెడ్డికి రూ.3 వేలు, బంగారు పతకం, ప్రశంసా పత్రం, రెండో స్థానంలో నిలిచిన కల్లి ఆకాంక్షకు రూ.2 వేలు, వెండి పతకం, ప్రశంసాపత్రం, మూడో స్థానంలో నిలిచిన షేక్ అమీర్ బాషాకు రూ.వెయ్యి, రజత పతకం, ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు. పై చదువుల్లోనూ రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, తల్లిదండ్రులతోపాటు సొంతూరు, పాఠశాలకు మంచి గుర్తింపును తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎ.శాంత భూలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, సిఆర్‌పి శివ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గోపి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈ-స్టాంపింగ్ ద్వారా రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి - రెంటచింతల

రిజిస్ట్రేషన్ చేసుకునేవారు ఇకనుంచి ఈ-స్టాంపింగ్ ద్వారా క్రయవిక్రయాలను చేసుకోవచ్చని గురజాల సబ్ రిజిస్ట్రార్ అశోక్ తెలిపారు. రెంటచింతలలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రిజిస్ట్రేషనకు రూ.100, రూ.50, రూ.20, రూ.10 నాన్ జ్యూడిషియల్ స్టాంప్స్‌ను ఈ స్టాంపింగ్ ద్వారా పొందవచ్చని అన్నారు. సచివాలయాల ద్వారా ఈ-స్టాంపులు అందుబాటులోకి తెస్తూ రాష్ట్ర రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ అనుమతి ఇచ్చిదని, ఇప్పటికే కొనుగోలు చేసిన ఫిజికల్ స్టాంపులు పంపిణీ నిలిచిపోయిందని తెలిపారు. అయితే గతంలో కొనుగోలు చేసిన స్టాంపులు చెల్లుబాటు అవుతాయని చెప్పారు. ఈ-స్టాంపింగ్ ద్వారా ఏమైనా సమస్యలుంటే గురజాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ నెల ఒకటి నుంచి రెంటచింతల భూములు ధరలు 20 నుంచి 30 దాకా పెరిగాయని, సబ్ రిజిస్ట్రార్ పరిధిలో 17 మంది స్టాంపు వెండర్లు ఉన్నారని తెలిపారు.

నెలల తరబడి నీటికి కటకట

ప్రజాశక్తి - బెల్లంకొండ

- బోర్ల మరమ్మతుకు గుర్రై నెలలు గడుస్తున్నా నిర్లిప్తత
- తన మాటను కార్యదర్శి వినడం లేదంటున్న సర్పంచ్

మండుతున్న ఎండలు ఒకవైపు అల్లాడిస్తుంటే మరోవైపు బోర్లు మరమ్మతులకు గుర్రై గొంతులు ఎండుతున్నాయి. ఇంటి అవసరాలకు బిందెడు నీరు కావాలన్నా అవస్థ పడాల్సి వస్తోంది. మండల కేంద్రమైన బెల్లంకొండలోని ఎస్టీ, బీసీ కాలనీల్లో ఈ సమస్య నెలల తరబడి పీడిస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. బెల్లకొండ ప్రజల నీటి అవసరాలు తీరే మార్గం ప్రధానంగా చేతి బోర్లే. కొంతమంది సొంతంగా బోర్లు వేసుకోగా మిగతావారంతా పంచాయతీ బోర్ల ద్వారానే నీరు తెచ్చుకుంటారు. గ్రామంలోని ఎస్టీ, బీసీ కాలనీలు పక్కపక్కన ఉండగా ఒక్కో కాలనీకి నాలుగు చొప్పున 8 బోర్లున్నాయి. వీటిల్లో నాలుగు బోర్లు మరమ్మతులకు గుర్రై రెండు మూణ్ణెల్లుగా పని చేయడం లేదు. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులను సంప్రదించినా పట్టించుకోవడం లేదని స్థానిక ఎస్టీ కాలనీ ప్రజలు ఆవేదనకు గురవుతున్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని వివిధ స్థాయిల సమీక్షల్లో నిత్యం చెబుతున్నా అవేవీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. దీనిపై స్థానిక సర్పంచ్ జి.జ్యోతిని సంప్రదించగా.. ప్రతిపక్ష పార్టీకి చెందిన వారం కావడంతో తన మాట పంచాయతీ కార్యదర్శి వినడం లేదని అన్నారు. పంచాయతీలో ఏ కార్యక్రమాలు చేసినా తనకు కనీస గౌరవం ఇవ్వడం లేదని, కార్యదర్శిని ప్రశ్నించినా 'మీకు చెప్పాల్సిన అవసరం లేదు.. చేతనైంది చేసుకోండి..' అంటున్నారని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి మధ్యాహ్నం 12 గంటలకు కార్యాలయానికి వస్తున్నారని, 4 గంటలకు వెళ్లిపోతున్నారని, ఏమైనా అడిగితే వ్యంగ్యంగా సమాధానం ఇస్తున్నారని అన్నారు. మరోవైపు పారిశుధ్య పనులూ తమ ప్రాంతాల్లో సరిగా చేయడం లేదని ఎస్టీ కాలనీ ప్రజలు చెబుతున్నారు. చెత్తను తొలగించాలన్నా, కాల్వలు పూడిక తీయాలన్నా వారం, నెలల తరబడి జాప్యం చేస్తున్నారని అంటున్నారు.

ఎస్టీ కాలనీలో మరమ్మతుకు గుర్రైన బోరు పంపు

మద్యం దొరకకున్నా కేసు ఎందుకు?

సెబ్ కార్యాలయం ఎదుట నిందితుల బంధువుల ఆందోళన - వారిపైనా కేసు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మద్యాన్ని అక్రమంగా తరలించిన కేసులో ఇద్దరిపై కేసు నమోదు చేయాన్ని వ్యతిరేకిస్తూ వారి బంధువులు ఆందోళనకు దిగగా వారిపైనా కేసు నమోదు చేశారు. దీనిపై వివరాల ప్రకారం.. మాచవరం మండలం తురకపాలేనికి చెందిన షేక్ సమీర్ వద్ద ఈనెల 14 తేదీన తెలంగాణ రాష్ట్రానికి చెందిన 43 మద్యం సీసాలను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) అధికారులు పట్టుకున్నారు. వాటిని ఎక్కడి నుండి తెచ్చారో ఆరా తీయగా మాచవరం మండలం చెన్నాయపాలేనికి చెందిన నాగరాజు నాయక్, గోపి నాయక్ వద్ద కొనుగోలు చేసినట్లు తేలింది. దీంతో అధికారులు చెన్నాయపాలేనికి వెళ్లి గోపినాయక్, నాగరాజు నాయక్ కోసం గాలించగా వారు కనిపించలేదు. అయితే వారిపైనా కేసు నమోదు చేసినట్లు వారి కుటుంబీకులు, బంధువులకు తెలియడంతో పిడుగురాళ్లలోని సెబ్ స్టేషన్ ఎదుట శుక్రవారం ఆందోళనకు దిగారు. మద్యం వారి వద్ద దొరక్కపోయినా వారిపై కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. ఈ క్రమంలో సెబ్ అధికారులకు, ఆందోళన కారులకు మధ్య తోపులాట జరిగింది. సమాచారం తెలుసు కున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారుల్లో నలుగుర్ని స్టేషన్‌కు తరలించారు. సెబ్ సిఐ కొండారెడ్డి ఫిర్యాదు మేరకు ఆందోళనకారులపై కేసు నమోదైంది.

చేనేత కార్మికుల సమస్యల పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి మంగళగిరి

రాష్ట్రంలో నేతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆటోనగర్ లోనీ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ శ్రీకాంత్ ప్రభా ప్రభాకర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్, కో-కన్వీనర్లు ఈ వినతి పత్రం అందజేశారు. చేనేత వృత్తి పరిశ్రమ నేడు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ సహాయ సహకారాలు ఎంతో అవసరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతన్న నేస్తం కింద మగ్గాలు ఉన్న చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.24,000 సమకూరుస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అయితే, ఈ పథకాన్ని నేతన్నలు అందరికీ, నేత నేస్తున్న కార్మికులకు, చేనేత ఉపవృత్తుల కార్మికులకు కూడా వర్తింపచేయాలని కోరారు. రాష్ట్రంలో వివిధ చేనేత కేంద్రాలలో నేత నేస్తున్న కార్మికులకు ప్రస్తుతం సరిపడినంత పని లభించడం లేదని, అందుకు మాస్టర్ వీవర్ల వద్ద చేనేత వస్త్రాలు నిల్వ ఉండి పోవడం ముఖ్య కారణమని, వారి వద్ద, చేనేత సహకార సంఘాల వద్ద నిల్వ ఉండిపోయిన చేనేత వస్త్రాలు రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్న విధంగానే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని విన్నవించారు. నేతన్న నేస్తం పథకం ప్రకారం సొంత మగ్గం ఏర్పరచుకోవాలంటే సొంత ఇల్లు కావాలి కనుక రాష్ట్రప్రభుత్వం ప్రతి నేతన్న కుటుంబానికి మూడు సెంట్లు స్థలం మంజూరు చేసి హౌస్ కం వర్క్ షెడ్ నిర్మించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. చేనేత కార్మికులకు సంబంధించిన తక్షణ కోరికలను ఆమోదించి అమలు జరపాలని ముఖ్యమంత్రిని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశాలను కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిని ఆమోదింప చేసి అమలుపరిచే విధంగా సీఎం కృషి చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో చేనేత ఐక్య కార్యచరణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ హైకోర్టు న్యాయవాది వైకె. రాష్ట్ర కో-కన్వీనర్లు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, పిల్లలమర్రి బాలకృష్ణ, కూరపాటి కోటేశ్వరరావు, రామనాథం పరమేశ్వరరావు, చిలువేరు గణేష్, డోకుపర్తి రామారావు , తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోలు బదిలీ

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని పలు గ్రామాల వీఆర్వోలను బదిలీ చేస్తూ ఉమ్మడి గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు తహశీల్దార్ కె.పుల్లారావు శుక్రవారం తెలిపారు. రెంటచింతల-1 వీఆర్వో ప్రవీణ మాచర్లకు బదిలీ అవ్వగా ఆమె స్థానంలో విజయపురిసౌత్ నుండి విఘ్నేశ్వరరావు, పాల్వాయి గేటు విఆర్ఒ ఎం.ఆస్మాన్ గురజాల మండలం పులిపాడుకు బదిలీ అయ్యారు. ఆమె స్థానములో వెల్దుర్తి నుంచి పి.జానయ్య, మంచికల్లు విఆర్ఒగా వెల్దుర్తి మండలం ఉప్పలపాడు నుంచి మల్లికార్జునరెడ్డి వచ్చినట్లు తెలిపారు.

పిహెచ్‌సిని సందర్శించిన నాణ్యత ప్రమాణాల సభ్యులు

ప్రజాశక్తి - రెంటచింతల

మండల కేంద్రమైన రెంటచింతలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ నాణ్యత ప్రమాణాల పరిశీలనా బృందం సభ్యులు డాక్టర్ రాంప్రసాద్ శుక్రవారం సందర్శించారు. పరిసరాలను పరిశీలించి ప్రతిరోజు ఓపీ ఎంత ఉంటుంది? కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారా? లేదా? గర్భిణులకు ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభయాన్ ద్వారా చికిత్స ఏ విధంగా అందిస్తున్నారనే దానిపై వివరాలు సేకరించారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ హేమ, సిహెచ్ఒ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

19న ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. చేనేతల డిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంగళగిరి చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మగ్గాల షెడ్లలోని కార్మికులను, సొంత మగ్గాలపై నేస్తున్న కార్మికులను కలిశారు. 19న జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇతర కార్మికులను కూడా కలుపుకొని రావాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిల్లల మరి బాలకృష్ణ, రామనాథం పూర్ణచంద్రరావు, కూరపాటి కోటేశ్వరరావు ,బత్తూరి మోహన్రావు, డోకుపర్తి రామారావు ,భీమిశెట్టి తేడేరు, పిల్లలమర్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

30న విజయవాడలో రైతుల సమస్యలపై మహాధర్నా

జయప్రదం చేయాలని నాయకుల పిలుపు - కొలనుకొండలో రైతు సంఘం జిల్లా విస్తృత సమావేశం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలంటూ జూన్ 30వ తేదీ విజయవాడ ధర్నా చౌక్ లో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కే ప్రభాకర్ రెడ్డి పిలుపిచ్చారు. శుక్రవారం కొలనుకొండ జాతీయ రహదారి వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యాలయంలో గుంటూరు జిల్లా విస్తృత సమావేశం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశవంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం నవంబరు, డిసెంబర్ నెలలలో అధికంగా వర్షాలు పడటం, 2023 ఏప్రిల్, మే నెలలలో అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిని రైతులు పూర్తిగా నష్టపోయారని అన్నారు. నష్టపోయిన రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ఎటువంటి సహాయక చర్యలు చేపట్టలేదని విమర్శించారు. 2022లో పంట నష్టపోయిన రైతులందరికీ పంట బీమా,ఇన్‌పుట్ సబ్సిడీలను వారి ఖాతాల్లో జమచేయలేదన్నారు. ఆర్‌బికెల ద్వారా రైతులకు సేవలు అందిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం పండించిన ధాన్యాన్ని రైతుల వద్ద మద్దతు ధరకు కొనుగోలు చేయలేదని మండి పడ్డారు. అంతేకాకుండా వ్యవసాయ మోటార్లకు విద్యుత్ మీటర్లు పెట్టాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల పరిధిలోని పలు అంశాలపై జోక్యం చేసుకుంటున్నా, కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాలు వ్యతిరేకించినప్పటికీ, మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేసేందుకు పూనుకుంటుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకాకుళం నుండి సత్య సాయి జిల్లా వరకు జాతీయ రహదారులు, రైల్వే లైన్లు, గ్యాస్ పైప్ లైన్లు, సాగునీటి కాలువలు, పారిశ్రామిక కారిడార్లు, సోలార్ ప్రాజెక్టులు వంటి నిర్మాణాల పేరుతో లక్షలాది ఎకరాలు భూ సేకరణకు పూనుకున్నాయని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యల పైన జూన్ 30వ తేదీ విజయవాడలో జరుగు మహా ధర్నాకు పెద్ద ఎత్తున రైతాంగం హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య మాట్లాడుతు గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో లక్షల ఎకరాలలో పత్తి, మిర్చి, మొక్కజొన్న, పొగాకు వంటి పంటల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇన్పుట్ సబ్సిడీ ఆహార పంటలకు ఎకరాకు రూ.10వేలు, వాణిజ్య పంటలకు రూ.25వేలు పెంచాలన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, పల్నాడు , ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల మెట్ట ప్రాంతాల సాగుదారులు సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు, ఎత్తిపోతల పథకాలకు అవసరమైన నిధులు కేటాయించి త్వరతగతిన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై కేశవరావు మాట్లాడుతు దేశంలోనే అత్యధికంగా 700 జిల్లాలలో రైతు సంఘం క్రియాశీలకంగా రైతాంగ సమస్యల పైన పనిచేస్తుందని అన్నారు. పోరాటాల ద్వారానే రైతాంగ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులందరూ ఏకతాటిపై సమస్యలను పరిష్కరించుకునేందుకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్, సంఘం జిల్లా నాయకులు మోదుగుల శ్రీనివాసరెడ్డి, వెంకట శివ, టి బక్కిరెడ్డి, ఎస్.కె ఎర్ర ఫీరు, పూర్ణయ్య, బ్రహ్మేశ్వర రావు, రామారావు, దొంతి రెడ్డి వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కె. ప్రభాకరరెడ్డి, వేదికపైన వి కృష్ణయ్య, వై కేశవరావు, జొన్నా శివశంకర్ , కె అజయ్ కుమార్

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలి

కాకుమానులో రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానం

ప్రజాశక్తి - పెదనందిపాడు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని, గుంటూరు జల్లాలో ల్యాండ్ అక్యుడేషన్ జరిగిందని, బాపట్ల జిల్లాలో కూడా భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. గురువారం కాకుమానులో కందుల శ్రీనివాసరావు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతు ఛానల్ పొడిగించాలాని కమ్యునిస్టులు, నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో 85 సంవత్సరాల నుండి రైతులను కూడగట్టుకుని పోరాటాలు చేయడం ద్వారా ఈ దశకు చేరుకున్నామన్నారు. ఈ గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు విస్తరించాలని కోరుతూ అనేక దఫాలుగా నీటిపారుదల శాఖ మంత్రులు అంబటి రాంబాబు, జిల్లా అధికారులను కలసి వినతి పత్రాలు సమర్పించామన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు మాట్లాడుతు గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించడం వల్ల ప్రత్తిపాడు, కాకుమాను, పెదనందిపాడు మండలం, పర్చూరు మండలంలోని 52 గ్రామాల్లో 60 వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందుతుందన్నారు. సిఐటియు నాయకులు కాకుమాను నాగేశ్వరావు మాట్లాడుతూ గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించడం వల్ల ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు అవటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. రైతు ఐక్యవేదిక నాయకులు నరిశెట్టి ఆచారి మాట్లాడుతూ 50 గ్రామాల ప్రజలకు సాగునీరుతో పాటు తాగునీటి సమస్య కూడా తీరుతుందని తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశంలో కాకుమాను మండలంలోని 44 వేల ఎకరాలు ముంపు గురవుతుందని, తక్షణం డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరటానికి చర్యలు తీసుకోవాలని తీర్మానించామని నాయకులు తెలిపారు. ఈ సమస్యను పరిష్కారం చేయాలని అధికారులకు వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించారు. కార్యక్రమంలో పోతినేని వేణుగోపాలరావు, పి నాగేశ్వరావు, డి హరి బాబు, మండవ సింగయ్య, జాస్తి రవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాశం రామారావు, వేదికపైన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

ప్రణాళికాబద్ధంగా జగనన్న సురక్ష క్యాంపెయిన్

కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ప్రజల ముందుకు ప్రభుత్వ సేవలను, అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న జగనన్న సురక్షా కార్యక్రమాన్ని అధికారులంతా సమన్వయంతో ప్రణాళిక ప్రకారం సక్రమంగా ప్రతి వార్డు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్‌లో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జెసి రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి జగనన్న సురక్షా కార్యక్రమంపై జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, యంపీడీఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా జగనన్న సురక్షా కార్యక్రమాన్ని జూన్ 23 నుంచి జులై 23 వరకూ ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహించాల్సి వుందన్నారు. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు బృందంగా ఏర్పడి ప్రతి రోజూ ఒక గ్రామ సచివాలయాన్ని, పట్టణ ప్రాంతాల్లో ఒక క్లస్టర్‌లోని వార్డు సచివాలయం వద్ద క్యాంపులు ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలకు సంబంధించి సర్టిఫికేట్లను మంజూరు చేయడం, అర్హత వున్న వారికి సంక్షేమ పథకాల లబ్ది కోసం అవసరమైన డాక్యుమెంట్ల మంజూరు, సాంకేతిక సమస్యలు పరిష్కరించాల్సి వుంటుందన్నారు. క్యాంప్ నిర్వహించడానికి ముందు రోజు నుండే సచివాలయాల ఉద్యోగులు, వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను తెలుసుకొని, వారితో దరఖాస్తు చేయించాల్సి వుంటుందన్నారు. ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహించే సమయంలో చేసుకున్న ధరఖాస్తులకు రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. దీనికోసం గ్రామ సచివాలయాల్లో మండల స్థాయిలో తహశీల్దార్, యంపీడీఓలతో రెండు బృందాలు, వార్డు సచివాలయాల్లో మున్సిపల్ కమిషనర్, అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌తో బృందాలు ఏర్పాటు చేసి వారంలో మూడు రోజులు సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహించాలన్నారు. శుక్రవారం సాయంత్రానికి నాటికి ప్రత్యేక బృందాల వివరాలు, సచివాలయాల వారీగా క్యాంప్ నిర్వహించే తేదీలను రూపొందించాలన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, యంపీడీఓలు జగనన్న సురక్షా కార్యక్రమంపై సచివాలయ ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. జూన్ 19న సచివాలయ పరిధిలో వాలంటీర్లకు జగనన్న సురక్షా కార్యక్రమంపై సచివాలయ ఉద్యోగులు అవగాహన కల్పించాలన్నారు. వాలంటీర్లు జూన్ 20 వ తేది నుండి ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న సురక్షా కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు సచివాలయంలో క్యాంప్ జరిగే తేదీపై విస్తతంగా ప్రచారం కల్పించాల్సి వుంటుందన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావు, జెడ్పీ సిఇఒ మోహన్‌రావు, ఆర్డీఓ ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల గోపిపై పీడీ యాక్టు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుచున్న మద్దిరాల గోపి అనే నిందితుడిపై పిడి యాక్టు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హఫీజ్ కథనం ప్రకారం అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మద్దిరాల గోపి 2వ లైన్ గుడిసెవాసుల కాలనీలో నివశిస్తుంటాడు. గంజాయి అమ్మకం కేసులలో నిందితుడుగా ఉన్నాడు. మరణాయుధాలు కల్గి ప్రజల్ని భయపెట్టటం వంటి చట్ట వ్యతిరేక కార్యకలా పాల్పడుతున్నాడని నిర్ధారించి పలు మార్లు హెచ్చరించినా అతని ప్రవర్తనలో మార్పురాకపోవడం వల్ల పిడి చట్టం అమలు చేశామన్నారు. ఇప్పటికే గోపిపై 15 క్రిమినల్ , 1 గంజాయి కేసులో నిందితుడుగా ఉన్నాడు. గుంటూరులో పలువురు కరుడు కట్టిన నిందితులపై పిడి యాక్టు అమలు చేసి రాజమండ్రి జైలుకు తరలించినట్లు ఎస్‌పి తెలిపారు. అదే విధంగా జిల్లాలో ఎవరైతే రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీట్ కలిగిన ప్రవర్తన తీరు మార్చుకోవాలని, ప్రజల శాంతి భద్రతలకు మరియు ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించటం మరియు మరణాయుధాలు కల్గి ప్రజల్ని భయపెట్టటం లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసే వారిని ఎట్టి పరిస్థితులలోను ఉపేక్షించేది లేదన్నారు.

యు1 జోన్ రైతుల నిరసన

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎటువంటి రుసుము చెల్లించుండా యు1 జోన్ నిలిపివేయాలని శుక్రవారం తాడేపల్లి పంట పొలాల్లో యు1 జోన్ రైతులు నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని అంజిరెడ్డి కాలనీ వద్ద గల యు1 జోన్ పంట పొలాల్లో రైతులు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం రాజధాని అవసరాల నిమిత్తం తాడేపల్లి, కుంచనపల్లి, కొలనుకొండ గ్రామాల్లో 180 ఎకరాల భూమి రిజర్వ్ జోన్‌లో పెట్టిందని తెలిపారు. ఈ భూములపై అమ్మకాలు, కొనుగోలు నిలిపివేయడంతో రైతులు ఆందోళన బాట పట్టిన సంగతిని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వచ్చి ఒక శాతం సిఎల్‌యు ఛార్జీలు చెల్లిస్తే జోన్ ఎత్తి వేసేందుకు సిద్ధమని, సిఆర్‌డిఎ అధికారులతో తాను మాట్లాడానని హామీనిచ్చిన సంగతిని గుర్తు చేశారు. రెండు రోజుల క్రితం మరలా రెండు శాతం సిఎల్‌యు ఛార్జీలు సుమారు ఎకరానికి రూ.5.60 లక్షలు చెల్లించాలని సిఆర్‌డిఎ అధికారులు నోటీసులు పంపడం పట్ల రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే రిజర్వ్ జోన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు బి.శ్రీనివాసరెడ్డి, బి.శివారెడ్డి, ఎం.సంజీవరెడ్డి, ఎం.మహేశ్వరరెడ్డి, ఇ.శివరాజేష్ కుమార్‌రెడ్డి, కె.రాజశేఖరరెడ్డి, బి.పోతురాజురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కీలకం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా ప్రతినిధుల నుండి అందే ఫిర్యాదులు, ఆర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విభాగాధిపతులకు నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ ఛాంబర్‌లో నగరంలోని కార్పొరేటర్లతో వార్డుల్లో అభివృద్ధి పనులు, స్థానిక సమస్యలపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజా ప్రతినిధులు గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కారనికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే ప్రజా సమస్యల పరిష్కారం, నగర సమగ్రాభివృద్ధి జరుగుతుందన్నారు. వార్డుల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై కార్పొరేటర్లు కూడా కమిషనర్ తో చర్చించడానికి ప్రత్యేక సమయం కావాలని కోరినందున ప్రతి శుక్రవారం కార్పొరేటర్లు తమ వార్డుకు సంబంధించిన అంశాలు చర్చించేందుకు అవకాశం ఉందన్నారు. మిగిలిన రోజుల్లో కూడా కార్పొరేటర్లకు అందుబాటులో ఉంటామని, వాట్సాప్‌లో తెలిపినా కూడా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

మహిళల మొబైల్స్‌లో 'దిశ' తప్పనిసరి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద అర్బన్ ట్రాఫిక్ ఎస్.ఐ లోకేశ్వరరావు ఆధ్వర్యంలో దిశ యాప్ డౌన్ లోడ్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లా డుతూ అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.జి. రాజేశ్వరరావు నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఈ యాప్‌ను తమ మొబైల్ ఫోన్‌లో మహిళలు తప్పనిసరిగా డౌన్ లోడ్ చేసుకోవాలని చెప్పారు. ప్రమాదంలో ఉన్న సమయంలో మహిళలు తమ మొబైల్ ఫోన్లో ఎస్.ఓ.ఎస్ బటన్ నొక్కితే వారు ఉన్న లొకేషన్ చాలా వేగంగా సమాచారం పోలీస్ సిబ్బందికి చేరు తుందని, దీని ఆధారంగా ఐదు నిమిషాలలో పోలీస్ సిబ్బంది అక్కడికి చేరు కొని వారిని రక్షించవచ్చని వివరించారు. దిశ యాప్ ప్రతి మహిళకూ రక్షణ కవచంలా పనిచేస్తుందని అన్నారు. శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు ఐదువందల మందితో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించామని, స్పెషల్ డ్రైవ్ సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగినట్లు చెప్పారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు, అర్బన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. **పెదకూరపాడు:** ప్రతి ఒక్కరూ దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని పెదకూరపాడు ఎస్సై వెంకట్రావు కోరారు. శుక్రవారం మం డలంలో ప్రధానమైన సెంటర్లలో దిశా యాప్ ను ప్రజల చేత డౌన్లోడ్ చేయించారు. దీనివల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్ ను విని

యోగించుకోవాలని కోరారు.**సత్తెనపల్లిరూరల్:** దిశ యాప్ మహిళలకు రక్షణ కవచమని ప్రతి ఒక్కరూ దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని పట్టణ సిఐ యు శోభన్ బాబు మహిళకు విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి పట్టణంలో దిశ యాప్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మహిళా పోలీసులు తాలూకా బస్టాండ్ ప్రాంతాల్లో దిశ యాప్ పై మహిళలకు అవగాహన కల్పించారు.

దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు పాటించండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

దోమల వలన ప్రమాదకర వ్యాధులు సంక్రమించే అవకాశం వున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా మలేరియా అధికారి కె.రత్నాకర్ విజ్ఞప్తి చేశారు. సత్తెనపల్లి 5వ సచివాలయ పరిధిలోని ఫిరోజ్ మందిరం ప్రాంతంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రవీంద్ర రత్నాకర్ మాట్లాడుతూ దోమలు వలన ప్రమాదకరమైన మలేరియా, చికున్ గున్యా, డెంగీ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాప్తి చెందుతాయని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి పట్టణ మలేరియా అధికారి సి హెచ్ ప్రభాకర్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు బి.రోశయ్య,వై.రాజేష్ పాల్, హెల్త్ అసిస్టెంట్లు షేక్ హుస్సేం , షేక్ షరీఫ్ శానిటరీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

చంద్రాజుపాలెంలో 'జన భాగిదారి'

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని చంద్రాజు పాలెంలోని అంగన్వాడీ కేంద్రంలో జన భాగి దారి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రులను సమావేశపరిచి ఆటలు, పాటలు, కథలు నేర్పించి.. వారి తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త టి.మల్లేశ్వరి, ఆశాజ్యోతి పాల్గొన్నారు.

పేదలకు అన్న దానం

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని కట్ట కింద బజారు వద్ద బొల్లా వెంకటకోటయ్య సత్యవతిఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు శుక్రవారం అన్నదానం చేశారు. ముఖ్యఅతిథిగా వినుకొండ వాసవిక్లబ్ ప్రెసిడెంట్ చిలంకూరి కోటేశ్వరరావు హాజరయ్యారు. తన వంతు సహాయ సహకారాలందిస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాప కులు బొల్లాశ్రీనివాసరావు, ఫౌండేషన్ అధ్యక్షులు బొల్లా రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద యువతి వివాహానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక 27వ వార్డులో నిరుపేద ముస్లిం యువతి వివాహ ఖర్చుల కోసం ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించింది. యువ తి తల్లి కరీమూన్‌కు రూ.10 వేల నగదును ప్రత్తిపాటి ఫౌం డేషన్ తరపున టిడిపి నాయకులు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎన్. వెంకాయమ్మ, నాయకులు మారుబోయిన శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షుడు కాలేషా వలి, కార్యదర్శి కన్నా, సింహం సాయి, షేక్ అమీర్ బాషా, రజక సంఘం అధ్యక్షుడు బంగారయ్య, 197వ బూత్ కన్వీనర్ ఎం.సుధాకర్ పాల్గొన్నారు.

వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో తాగునీటి ట్యాంకు ఏర్పాటు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

వెల్దుర్తి మండల పరిధిలోని కొత్త పుల్లారెడ్డి గూడెంలో వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మించిన నీటి ట్యాంకును వెల్దుర్తి మండలం అధ్యక్షుడు చింత శివరామయ్య శుక్రవారం ప్రారం భించారు. ట్యాప్ స్టాండ్ లను ఎంపీడీవో ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ట్యాప్ స్టాండ్ కి అనుసంధానం గా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ద్వారా మురుగు నీటి సమస్య ఉండదని, ప్రతి నీటి బొట్టు భూమిలోకి ఇంకుతుందని అన్నారు. వాటర్ ఎయిడ్ ఇండియా ఐఎస్ మాడెబోయిన గురు ప్రసాద్ మాట్లాడుతూ ట్యాంకు ను ట్యాప్‌స్టాండ్‌ల బాధ్యతను నీటి పర్యవేక్షణ కమిటీ చూసుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు బాలునాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ బాలు నాయక్, పంచాయతీ కార్యదర్శి మకట్ లాల్ నాయక్, వాటర్ ఎయిడ్ ఇండియా ఇంజనీర్ పవన్ కుమార్, సర్పంచ్ బి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీల నిర్మాణపనుల పరిశీలన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక 19, 20వ వార్డులలో రూ.34 లక్షలతో జరుగుతున్న పనులను చైర్మన్ ఎస్.కె.రఫానీ శుక్రవారం పరిశీలించారు. స్థానిక 19,20వ వార్డులలో కబ్రిస్తాన్ పక్క బజారు చిన్న పేరు సాహెబ్ రోడ్‌లోని డ్రైనేజీలను రూ.34 లక్షలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బం దికి తగు చుచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్. గోవిందరావు, పట్టణ వైసీపీ పార్టీ అధ్యక్షులు తలహాఖాన్, కౌన్సిలర్లు నసీమా బేగం, బేరింగ్ మౌలాలి,బడే బాయ్ పాల్గొన్నారు.

ఇక సామాన్యుల పరిస్థితేంటి?: టిడిపి

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో ఎంపి కుటుంబానికే రక్షణ లేదంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్టణంలో అధికార పార్టీ ఎంపీ, భార్య కుమారుడుని 48 గంటలపాటు కిడ్నాప్ చేస్తే హోంశాఖ డిజిపి ఏమి చేస్తున్నారో సవ ధానం చెప్పాలన్నారు. ఒకప్పుడు విశాఖ నగరం ఫైనాన్స్ క్యాపిటల్ గా ఎదిగితే నేడు మాఫియాలో క్రైమ్ క్యాపిటల్ గా మార్చారని విమర్శించారు. సీఎం అసమర్ధ పాలనను తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్ర ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

పల్నాడు జిల్లాలో అధికార పార్టీ టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించి దొంగ ఓట్లను చేర్చుకునే కుట్ర చేస్తోందని జీవీ ఆంజనేయులు ఆరోపించారు. ఓటమి భయంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు అధికారులపై ఒత్తిడి తెచ్చి ఓట్ల తొలగింపునకు చేస్తున్న ప్రయత్నం చట్ట విరుద్ధమని, అర్హుల ఓట్లను తొలగిస్తే అధికారులు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. వినుకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఏడువేల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కనుమల్లపూడిలో అర్హులైన 24 మంది ఓట్లు తొలగించారని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఓట్ల తొలగింపు, దొంగ ఓట్ల చేర్పులపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

సమావేశంలో మాట్లాడుతున్న జివి ఆంజనేయులు

చేయడంతో పాటు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు.వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పొలిటికల్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడమే కాకుండా రియల్ టైం నుంచి డబ్బులు వసూలు చేస్తూ చీకటి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. పసుపులేరు బ్రిడ్జి వద్ద ప్రభుత్వ భూములను బినామీలతో అన్యాక్రాంతం చేయించి దోచుకుంటోంది ఎమ్మెల్యేనే అని ఆరోపించారు.

'రాష్ట్రంలో సైకో పాలన పోవాలి'

ప్రజాశక్తి-రాజుపాలెం

రాష్ట్రంలో సైకో జగన్ మోహన్ రెడ్డి పాలన ను పారద్రోలాలని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం రాజుపాలెం కల్యాణ మండపం ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వచ్చే ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని అన్నారు. కార్యకర్తలు గ్రామంలోని ఓటర్ జాబితా పై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్ర నాయకులు టి. వెంకటేష్ యాదవ్, పార్టీ జిల్లా కార్యదర్శి పి.కోటయ్య, మండల పార్టీ అధ్యక్షులు పి.పెద్దిరాజు పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్స్ పంపిణీ

ప్రజాశక్తి - మాచర్ల

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో విద్యకు పెద్దపీట వేయడం జరిగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి అన్నారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం విద్యార్థినులకు విద్యా కానుక కిట్స్ పంపిణి కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను అందిపుచ్చుకుని విద్యా ర్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కోండారెడ్డి, జడ్‌పి టిసి మల్లుస్వామి, ఎంఇఒ వేముల నాగయ్య, హెచ్.ఎం ఐవి నాగమణి, కౌన్సిలర్ గట్ల అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక బిఆర్‌ఐజి మున్సిపల్ హైస్కూల్‌లో వరుసగా నాలుగో ఏడాది జగనన్న విద్యాకానుక కిట్స్‌ను పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థికి ఉచితంగా బైలింగువల్ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, 3 జతల యూనిఫాం క్లాత్ కుట్టు కూలితో సహా, ఒక జత బూట్లు, 2 జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు, ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీని అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్.కె.రఫాని ,మాజీ సొసైటీ చైర్మన్ తోట బ్రహ్మస్వాములు, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.గోవిందరావు, కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, స్కూల్ చైర్మన్ టి.సుజాత, స్కూల్ వైస్ చైర్మన్ రాము నాయక్, 36వ వార్డు ఇన్‌ఛార్జి శివప్రసాద్ పాల్గొన్నారు.

పెద్దకంచర్లలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - వినుకొండ

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం మండలంలోని గోనుగుంట్ల వారి పాలెంలో ఇంటిం టికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావులు హాజరయ్యారు. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి, ఎంపిటిసి, జడ్పిటిసి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీమా డబ్బు అందజేత

ప్రజాశక్తి - చిలకలూరిపేట



స్థానిక పురుషోత్తమ పట్నం లోని 20వ వార్డులో గురువారం మృతి చెందిన ఆవుల శ్రీనివాసరావు కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం కింద రూ.10 వేలను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మాజీ సొసైటీ చైర్మన్ తోటా బ్రహ్మ స్వాములు శుక్రవారం అందజేశారు. ఈ సంద ర్భంగా శ్రీనివాసరావు భార్య రాధిక, కుటుంబ సభ్యులు మంత్రి విడదల రజినికి కృతజ్ఞతలు తెలిపారు.

పొన్నూరులో 'జగనన్న ఆణిముత్యాలు'

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మండల విద్యాశాఖ అధికారి రుద్రపాటి శోభా చంద్ అన్నారు. పొన్నూరులోని శ్రీరామ హై స్కూల్ లో జగనన్న ఆణి ముత్యాలు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఇంటర్మీడియట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను చేబ్రోలు ప్రభుత్వ కళాశాల విద్యార్థి పల్లె నవీన్‌బాబు, నారి శెట్టి స్వప్నశ్రీ, పాకనాటి పూర్ణిమ,ఎస్ రమ్య సత్కరించి ఒక్కొక్కరికి రూ.15 వేల నగదు బహుమతి, బంగారు పతకాలు, ప్రశంస పత్రాలు అంద జేశారు. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు దాసరి భానుశ్రీ కు రూ. 15 వేలు నగదు బహుమతి, ప్రశంసా పత్రం, భవానికి రూ.10 వేలు , నెమలికంట వెంకట శ్రీ నాగ లక్ష్మి, హిమజాలకు రూ.5 వేల

చొప్పు 5వేల రూపాయల నగదు బహుమతి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. శ్రీరామ మున్సిపల్ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు బట్టు నిహారిక సయ్యద్, రుక్సానా జి.శివ నాగారుక్మిణి హిమజలకు రూ.5 వేలు నగదు బహుమతిని అందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రుద్రపాటి శోభాచన్, ఎంపిపి భవనం పద్మలీల, శ్రీరామ మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు లాజర్‌బాబు, చింతలపూడి ప్రధానోపాధ్యాయులు సాయి, బాలికల హై స్కూల్ ప్రధాన ఉపా ధ్యాయులు జ్యోతిర్మయి, జడ్పీహెచ్‌ఎస్ నిడుబ్రోలు ప్రధానోపా ధ్యాయులు శివలక్ష్మి నిడుబ్రోలు మున్సిపల్ హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు వివి రాఘవులు, ఎంఆర్‌సి దాసు పాల్గొన్నారు.

తాళ్లాయపాలెంలో ' అంగన్వాడీ పిలుస్తోంది'

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని ప్రాంతంలోని మందడం 6 కేంద్రం (తాళ్లాయపాలెం)లో శుక్రవారం 'అంగన్వాడీ పిలుస్తోంది' కార్యక్రమం జరిగింది. మందడం సెక్టార్ సూపర్ వైజర్ శ్రీలత, అంగన్వాడీ కార్యకర్త పి.తనూజ, సహాయకురాలు గ్రామంలో తిరిగి అంగన్వాడీ కేంద్రాల ప్రాధాన్యత గురించి వివ రించారు. చిన్నారుల తల్లిదండ్రులను కలిసి కేంద్రాల నిర్వహణపై మాట్లాడారు. అనంతరం 'అంగన్వాడి పిలుస్తోంది' గురించి శ్రీలత వివరించారు. చిన్నారులకు ఆట,పాటలతో చదువు చెప్పే నిలయాలు అంగన్వాడీ కేంద్రాలని చెప్పారు. పిల్లల్లో సృజనాత్మక,శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించడంతో పాటు వారి శారీరక, మానసికాభివృద్ధికి తోడ్పడుతుందని, ఆరోగ్యానికి ప్రాధాన్యత నిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెప్పారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణం రూరల్ గ్రామాలలో రేపు శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సబ్‌స్టేషన్, 11కెవి లైను మరమ్మతుల రీత్యా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పొన్నూరు విద్యుత్ ఏడి ఇ. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

రీసర్వే విధానంపై ట్రైనీ కలెక్టర్లకు అవగాహన

ప్రజాశక్తి-దుగ్గిరాల

ట్రైన్ కలెక్టర్ల బృందం శుక్రవారం మండలంలోని తుమ్మపూడిలో భూమి రీ సర్వే విధానాన్ని పరి శీలించారు. బ్రిటిష్ హయాంలో రీ సర్వే జరపటానికి ఉపయోగించిన పరికరాలను పరిశీలించారు.ప్రస్తుతం రీ సర్వేలో ఏ విధమైన డ్రోన్ టెక్నాలజీని ఉపయోగిస్తోంది, ఓఆర్ఐ మ్యాప్ తయారు చేసే విధానం, తయారు చేసే రికార్డుల గురించి ట్రైనింగ్ కలెక్టర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిషన్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ వారి కార్యాలయానికి చెందిన పి వి ఎస్ కుమార్ ఎపి హెచ్‌ఆర్‌డి కార్యాలయానికి చెందిన అడ్మిన్ రవీంద్ర, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే పి.శ్రీనివాస్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్

ఆఫ్ సర్వే కోటిరెడ్డి, తహశీల్దార్ కె.మల్లేశ్వరి, సర్వేయర్ గోపాల్ పాల్గొన్నారు.

ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి

ప్రజాశక్తి - మంగళగిరి

మలేరియా మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక కుప్పురావు కాల నీలోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని గుంటూరు జోనల్ మలేరియా అధికారి డాక్టర్ పి.వినోద్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణకు, ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, నీటి నిల్వలను ఎప్పటికప్పుడు ధ్వంసం చేయాలని కోరారు. జ్వర లక్షణాలు కనపడిన వెంటనే ఆయా ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక మెడికల్ అధికారి డాక్టర్ సత్యవతి, సూపర్‌వైజర్లు మంగరాజు, సాగర్, సైదులు, జయలక్ష్మి, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

మలేరియా మాసోత్సవ ర్యాలీ శుక్రవారం పట్టణంలోని సాలిపేట ప్రాంతంలో నిర్వహించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ డి.కిషోర్‌కుమార్ ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్.ఉమాకాంత్, అసిస్టెంట్ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి మాట్లాడారు. ఇంటింటికి కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో ఫైలేరియా హెల్త్ ఇన్‌స్పెక్టర్ జి.రవికుమార్, సిబ్బంది జి.జ్యోతి, ఎం.సౌమ్య, వి.శ్రీదేవి, కె.శ్రీనివాసులు, ఏఎన్‌ఎంలు కె.ప్రసన్న, ఎస్.సునీత, ఎన్. సునీత పాల్గొన్నారు.

మక్కా మసీదు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి

అంజుమన్ ఈ హిమాయతుల్ ఇస్లాం సంస్థ ఆధ్వర్యంలో పాత మంగళగిరిలో ఉన్న మక్కా మసీదు ను షహీద్ చేసి అతి సుందరంగా నిర్మించారు. ఈ మసీదు ను సుమారు ఒక కోటి రూపాయలకు పైగా ఖర్చుతో, అంజుమన్ సంస్థ, సంఘ సభ్యులు, పుర ప్రముఖులు సహకారంతో పూర్తి చేశారు. ఈ మసీదును శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎండి ఇక్బాల్ అహ్మద్ సాహెబ్ (ముస్లిం యువతరం కమిటీ మాజీ అధ్యక్షులు), పఠాన్ అలీ భాషా ఖాన్ సాహెబ్ (ముస్లిం ఫ్రంట్ కన్వీనర్), షేక్ మొహమ్మద్ రఫీ సాహెబ్ (మాజీ

కౌన్సి లర్, ముస్లిం ఫ్రంట్ అధ్యక్షులు), పఠాన్ అష్రఫ్ ఖాన్ అధ్యక్షులు, షేక్ అజ్గర్ అలీ కార్యదర్శి,ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తస్లీం బాషా, షేక్ నాసిర్, షేక్ మహబూబ్ సుభాని, అంజుమన్ మాజీ కార్యదర్శి సయ్యద్ అక్బర్ అలీ , మసీద్ కమిటీ సభ్యులు చిన్న తంగేళ్ల, మహబూజానీ షేక్ హుస్సేన్ ,షేక్ అన్వర్,షేక్ నాగుల్ పాల్గొన్నారు.

సాంకేతిక విద్యే లక్ష్యం

ప్రజాశక్తి-తాడేపల్లి: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చే బాలి కలకు సాంకేతిక విద్యను అందించడమే తమ లక్ష్యమని కెఇఎస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కె.పద్మజావాణి చెప్పారు. శుక్రవారం తాడేపల్లి ప్రెస క్లబ్‌లో విలేకరులతో ఆమె మాట్లాడారు. తమ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో మంచి ఉద్యోగాల్లో స్థిర పడ్డారని చెప్పారు. మొట్టమొదటిసారిగా రాజధాని ప్రాంతం విజయవాడలో ఉమెన్స్ కళాశాల కెఇ ఎస్ పాలిటెక్నిక్ కళాశాల అని చెప్పారు. విజయవాడ పిడబ్ల్యుడి గ్రౌండ్‌లో ఉన్న కళాశాలను ప్రస్తుతం వడ్డే శ్వరానికి మార్చినట్లు చెప్పారు. కోఎడ్యుకేషన్ నిర్వహించేందుకు అనుమతులు వచ్చాయని చెప్పారు. సూపరింటెండెంట్ కె.రాజ్యలక్ష్మి, అకౌంటెంట్ పి.చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

25 న ఈ - శ్రమ్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి: సినీ పరిశ్రమలోని 24 విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర ప్రభుత్వం' ఈ- శ్రమ్ కార్డులను ఉచితంగా అందచేస్తుందని ఎపి మూవీ ఆర్టిస్ట్స్ అసో సియేషన్ వ్యవస్థాపకులు దిలీప్ రాజా శుక్రవారం తెలిపారు. ఉదయం 9 గంటలనుండి స్థానిక సుల్తానాబాద్ లోని రత్న ఫార్చ్యూన్ కళ్యాణ మంటపంలో తెనాలి కార్మిక శాఖ సహాయ కమీషనర్ శివ ప్రసాద్, ఇన్ స్పెక్టర్ వినయ కుమార్ లు అందచేస్తారని అన్నారు. కార్డు తయారు చేయడానికి అయ్యే ఖర్చును మా ఏపి భరిస్తుందని వివరించారు.'ఈ - శ్రమ్' కార్డులు గల కార్మి కులకు రూ.2 లక్షల ప్రమాద బీమా సౌకర్యం వుంటుందని చెప్పారు.

సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మణ్ అడపా శేషగిరిరావు శుభాకాంక్షలు తెలిపారు.**పొన్నూరు రూరల్:** సజ్జల రామకృష్ణారెడ్డిని పొన్నూరు వైసిపి నాయకులు కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో కేక్ కట్ చేయించారు.

నేడు నెలకుదిటి నాగేశ్వరరావు వర్ధంతి సభ

ప్రజాశక్తి - తుళ్లూరు

తొలి తరం కమ్యూనిస్టు నాయకులు,అమరజీవి నెలకుదిటి నాగేశ్వరరావు వర్ధంతి సభ రాజధాని లోని దొండపాడు లో శనివారం నిర్వహించనున్నట్లు సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి ఒక ప్రకటనలో తెలిపారు.రైతు, కూలీ, పేదల సమస్యల కోసం నికరంగా నిలబడి పని చేసిన నాగేశ్వరరావు వర్ధంతి సభలో సిపిఎం శ్రేణులతో పాటు, నాగేశ్వర రావు అభిమానులు పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దొండపాడు లోని ఆయన విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం సభ నిర్వహిస్తామని తెలిపారు.

చెక్క బండ్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సహకారంతో మంగళగిరి పట్టణానికి చెందిన చిరు వ్యాపారులకు ఇస్త్రీ బండి, చెక్కబండ్లను పంపిణీ చేశారు. ఆర్కే కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో చిరు వ్యాపారులు డి.రమేష్, అహ్మద్ అలీ, డి.బాబురావు, చంద్రమ్మలకు వీటిని అందజేశారు. ఒకరికి ఇస్త్రీ బండి, ముగ్గురికి చెక్క బండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయ కులు ఎం.మల్లేశ్వరరావు, ఎండి ఫిరోజ్, ఎస్.సునీత, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలకు ట్యాంకర్లతో తాగునీరు

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి టిడ్కో గృహ సముదాయంలో తాగునీటిని సరఫరా చేసే మోటార్ మరమ్మతుల కారణంగా తాగునీటికి అంతరాయం ఏర్పడింది. దీంతో తాగునీటి కోసం టిడ్కో గృహాల నివాసితులు ఇబ్బంది పడుతున్నారు. పార్టీ నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. శుక్రవారం 'జలధార' పేరుతో రెండు తాగునీటి ట్యాంకర్ల ద్వారా మొత్తం 5 ట్రిప్పుల తాగునీటిని సరఫరా చేయించారు. ఈ సందర్భంగా లోకేష్‌కు టిడ్కో గృహ సముదాయంలోని నివాసితులు ధన్యవాదాలు తెలిపారు. మంచినీటి పునరుద్ధరణ జరిగే వరకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు తెలిపారు.

క్రికెట్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సంజీవనగర్‌కు చెందిన ప్లేబాయ్ టీమ్, నూరాని మసీదు సిసి టీమ్‌లకు శుక్రవారం టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ ఉద్దేశమన్నారు. క్రీడాకారులు మరింత నైపుణ్యంగా ఆడి తాడేపల్లికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇ.పెంచలయ్య, రవికుమార్, యు.కోటేశ్వరరావు, పీటర్‌పాల్, ఎస్.కిరణ్, కె.సాయిచంద్, మోహన్, ఎస్‌కె రఫీ తదితరులు పాల్గొన్నారు. ఇరు టీమ్‌లకు చెందిన 20 మంది యువకులు పాల్గొని క్రికెట్ కిట్లు అందుకున్నారు.

గీతా నర్సింగ్ హోమ్ కు 50 వసంతాలు పూర్తి

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక శివాజీ చౌక్ లో ఏర్పాటు చేసిన గీత నర్సింగ్ హోమ్ 50 వసంతాలు పూర్తి చేసు కున్న సందర్భంగా వ్యవ స్థాపకులు డాక్టర్ పాటిబండ్ల దక్షిణా మూర్తిని పలువురు వైద్య బృందం అభినందించింది. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ వైద్య రంగంలో సుదీర్ఘ అనుభవం గడించిన డాక్టర్ దక్షిణామూర్తి, డాక్టర్ వేణుగోపాల్ అభినంద నీయులని కొని యాడారు. కార్యక్రమంలో సిటీ స్కాన్ అండ్ డయాగ్నస్టిక్ సెంటర్ అధినేత డాక్టర్ చందు సాంబశివుడు, డైరెక్టర్లు డాక్టర్ బి.సత్య నారాయణ, డాక్టర్ కె.శ్యాంప్రసాద్, డాక్టర్ జె కోటి నాగయ్య , డాక్టర్ కె.శివరామకృష్ణ, డాక్టర్ వి శేషగిరిరావు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నేడు నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు గుంటూరు శంకర్ విలాస్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిపిఎం, సిపిఐ గుంటూరు జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా నిత్యజీవితావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగి ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయని, ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి మోయలేని భారాలు మోపిందన్నారు. దీనికి వ్యతిరేకంగా జరిగే ఆందోళనలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పిజి ఈసెట్‌లో చిప్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజి విద్యార్థులు ఎపి పిజి ఈసెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర తెలిపారు. ఈ సందర్భంగా విద్యాధర మాట్లాడుతూ పీజీఈసెట్‌లో చిప్స్ విద్యార్థులు మొత్తం 58 మంది పరీక్షకు హాజరు కాగా 51 మంది అర్హత సాధించారని అన్నారు. వారిలో వందలోపు ర్యాంకులు ముగ్గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. పి.శ్రీవల్లి 14వ రాంకు, సిహెచ్.భార్గవి, వెంకటరమణ 48వ ర్యాంకులు సాధించినట్లు డాక్టర్ విద్యాధర తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ సి.ఎన్.శ్రీనివాస్, కళాశాల కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ, ఉత్తమ ర్యాంకులు సాధించి, ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

పివిఎన్ఎస్ శ్రీవల్లి (14)

సిహెచ భార్గవి(48 ర్యాంకు)

ఎం వెంకట రమణ (48)

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

సెయింట్ ఆన్స్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో మాస్టర్ మైండ్స్ అరబిందో టీమ్‌రిజ్ వారు ఎంబిఐఎఫ్ సహకారంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ రెవరెండ్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాణి అధ్యక్షత వహించారు. విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో 120 మంది విద్యార్థినులు పాల్గొనగా 89 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ జే.ప్రతాపరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎంపికైన విద్యార్థినులకు నియామక పత్రాలను అందజేశారు.

బిసి దివ్వ బాయ్

ఎం కీర్తన

ఎస్ వైష్ణవి

ఎన్‌జెవిఎస్ పవన్

వై సాంబశివరావు

పిజి ఈసెట్‌లో హిందూ ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు :వెంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి వారు ఇటీవల విడుదల చేసిన పీజీ ఈసెట్ ఫలితాల్లో ఎంఫార్మసీ ఫలితాల్లో అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు.23మంది బి.ఫార్మసీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పిజిఈ సెట్ పరీక్షలకు హాజరవగా వారందరూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఐదుగురు విద్యార్థులు 250లోపు ర్యాంకులు సాధించారన్నారు. ఎం.కీర్తన 61వ ర్యాంకు, ఎస్ వైష్ణవి, వై.సాంబశివరావు 96వ ర్యాంకు, బి.చిరుదివ్య బాయి 121వ ర్యాంకు, ఎన్‌జెవిఎస్ పవన్ 250వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలియచేశారన్నారు. వీరందరూ వివిధ ఫార్మసీ కళాశాలలో ఎం.ఫార్మసీ కోర్స్ లో అడ్మిషన్ పొందగలరు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఉత్తమ రాంకులు సాధించిన విద్యార్థులకు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కొండా రవికుమార్, ఒఎస్‌డి డాక్టర్ పి.సీతారామయ్య, పీజీ ఈసెట్ కోచింగ్ ఇన్‌ఛార్జిలు సి. హెచ్ ప్రసాదరావు, వై.రత్నసింధు, అధ్యాపకులు అభినందించారు.

ఆధునీకరించిన ఆర్‌డిఒ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

ఇటీవల మరమ్మతులు చేపట్టి, ఆధునీకరించిన గుంటూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనరాయణ శర్మలతో కలసి ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలోని వివిధ విభాగాలను కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో, డిఆర్‌ఓ కె.చంద్రశేఖరరావు, ఆర్‌డిఒ ప్రభాకర్‌రెడ్డి, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ , తదితరులు

ఓటర్ల జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో ఓటర్ల జాబితా పకడ్బందీగా రూపొందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఈఆర్వోలు, ఏఈఆర్వోలను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024, ఓటర్ల జాబితా అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి, సూచనలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావుతో కలసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంవత్సరంలో జరుగుతున్న ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్ళి ఓటర్ల జాబితా సక్రమంగా రూపొందించేలా ఈఆర్వోలు, ఏఈఆర్వోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నూతనంగా నియమించిన బీఎల్వోలకు ఓటరు క్లైయిమ్ పరిష్కారంపై పూర్తి అవగాహన కల్పించేలా శిక్షణ అందించాలన్నారు. ఓటర్ల జాబితాలో నూతన ఓట్లు చేర్పులు, తొలగించటం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే ఖచ్చితంగా చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో షెల్టర్ లెస్ వ్యక్తులను ఓటర్ల జాబితా చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్ళినప్పుడు నూతన ఓటరు ధరఖాస్తుతో పాటు, తప్పుల సవరణకు సంబంధించి ధరఖాస్తులను స్వీకరించాలన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించేందుకు విద్యాసంస్థల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. జెండర్ రేషియో, ఈపీ రేషియోలో తేడాలు ఉన్న నియోజకవర్గాల్లో పోలింగ్ బూత్ వారీగా ఓటర్ల వివరాలను ఈఆర్వోలు, ఏఈఆర్వోలు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు క్లైయిమ్స్ లను పెండింగ్ లేకుండా బీఎల్వోలు ఎప్పటికప్పుడు విచారించి సక్రమంగా పరిష్కరించేలా ఈఆర్వోలు, ఏఈఆర్వోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లలితా, గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజా, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఏఈఆర్వోలైన తహశీల్దార్లు రవిబాబు, ఫణీంద్రబాబు, శ్రీకాంత్, సాంబశివరావు, నగేష్, రత్నం, రాం ప్రసాదు, గుంటూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్లు వెంకట కష్ణయ్య, బి శ్రీనివాస్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ సిద్ధార్థ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

చట్టాలపై అధికారులకు అవగాహన ఉండాలి : జెడిఎ

ప్రజాశక్తి-గుంటూరు

విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు సంబంధించిన చట్టాలపై ప్రతి ఒక్క అధికారి అవగాహన కల్పించటానికి వ్యవసాయశాఖ కమిషనరేట్ నుంచి జాయింట్ డైరెక్టర్ విడివి కృపాదాస్ ఆధ్వరంలో శుక్రవారం జెడ్పీ సమావేశ మందిరంలో శిక్షనా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో పల్నాడు, గుంటూరు, బాపట్లకు చెందిన అధికారులు పాల్గొన్నారు. జెడిఎ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగు మందులు అందించటంలో చట్టాల ప్రాముఖ్యత గురించి, వాటి అమలు గురించి వివరించారు. నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను అందించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌లోకి, రైతులకు సరఫరా చేసే ప్రైవేటు కంపెనీలు, డీలర్లపై చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. అలాగే లైసెన్స్ లేకుండా అనధికారికంగా వ్యవసాయ ఉత్పత్తులు ఎక్కడైనా దొరికినా, సరఫరా చేసినా వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశాన్ని తెలియజేశారు. రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖకు ఉందన్నారు. శిక్షణా కార్యక్రమంలో కమిషనరేట్ నుంచి ఎడిఎ సుదర్శన్‌రాజు, ఎస్.వెంకటేశ్వర్లు, విత్తన చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిషనరేట్ ఎడిఎ జి.సునీత, గుంటూరు డిఎఒ ఎన్.వెంకటేశ్వర్లు, ప ల్నాడు డిఎఒ ఐ.మురళి, బాపట్ల డిఇఎ అబ్దుల్ సత్తార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కృపాదాస్

గుంటూరు జిల్లాలో 452 మందికి అక్రిడిటేషన్లు మంజూరు

ప్రజాశక్తి-గుంటూరు :జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు 2023, 2024 సంవత్సరాలకు మొదటి విడతలో 452 మందికి అక్రిడిటేషన్లు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 38లో ఉన్న అన్ని నిబంధనలను ఖచ్చితంగా పాటించి, అర్హత ఉన్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ఇవ్వడానికి కమిటీ అంగీకారం తెలిపిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా జిల్లాలో అర్హత ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు, పిరియాడికల్, ఫ్రీలాన్సర్స్ , వెటరన్ పాత్రికేయులలో అన్ని నిబంధనలు పూర్తిచేసిన 452 మంది జర్నలిస్టులకు మొదటి విడతలో అక్రిడిటేషన్‌లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అక్రిడిటేషన్ మంజూరు కాని వారు రాష్ట్ర సమాచార శాఖ వెబ్ సైట్‌లో వెంటనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అవసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేసి, సదరు కాపీలను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. అనంతరం అప్లోడ్ చేసిన దరఖాస్తులను పరిశీలన చేసి తదుపరి కమిటీ సమావేశంలో అర్హత ఉన్న వారికి అక్రిడిటేషన్‌ల మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ కన్వీనరు , జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి అబ్దుల్ రఫీక్ , డివిజనల్ పీఆర్ఓ జె.శ్యామ్ కుమార్ , జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సాక్షి దినపత్రిక డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ డి. రమేష్ బాబు, అక్షర భూమి దినపత్రిక ఎడిటర్ ఎడిటర్ ఇన్ చీఫ్ బిల్లా రాజు, టివి 9 కరస్పాండెంట్ టి.నాగరాజు, హాన్స్ ఇండియా ఫొటోగ్రాఫర్ బి. శ్రీనివాసరావు, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ షేక్. మహబూబ్ సుబాని , వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ జయరామకష్ణ, గృహ నిర్మాణ శాఖ డిఈ డి. శ్రీనివాసులు, ఆర్టీసి రీజనల్ మేనేజర్ రవికాంత్ తదితరులు

హరగోపాల్‌పై రాజద్రోహం కేసు అన్యాయం

ప్రజాశక్తి-గుంటూరు

పౌర సమాజం గౌరవించే వ్యక్తి ఐదు దశాబ్దాలుగా వివిధ యూనివర్సిటీల్లో అధ్యాపకులుగా పనిచేస్తున్న పౌర హక్కుల ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ హరగోపాల్‌పై దేశద్రోహం కేసు బనాయించటం ఘోరమైన చర్య అని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమాజానికి మంచీ, చెడ్డా చెప్పగలిగే మేధావిగా గౌరవించబడే హరగోపాల్ లాంటి వారికే నల్లచట్టం బిగుసుకుంటే ఇతరుల పరిస్థితి ఏమిటనే విషయాన్ని అభ్యుదయ వాదులు ఆలోచించాలని కోరారు. గతేడాది ఏదో ఒక కేసులో గుట్టుచప్పుడు కాకుండా రూపొందించిన ఎఫ్ఐఆర్‌లో ప్రొఫెసర్ హరగోపాల్ పేరు నిందితుడిగా ఉందని, ప్రస్తుతం దేశంలో అత్యంత వివాదాస్పదమైన నల్ల చట్టంగా ఉన్న చట్ట వ్యతిరేక కార్యకలాపాల చట్టం ఉపా, సుప్రీం కోర్టు చేతనే విమర్శలు పొందిన రాజద్రోహంతో సహా అనేక చట్టాలు, సెక్షన్లు హరగోపాల్‌పై బనాయించటం ఆందోళన కలిగిస్తుందన్నారు. హరగోపాల్‌తోపాటు ప్రజారంగంలో చురుగ్గా ఉంటున్న 152 మంది ఈ కేసుల్లో నిందితులుగా ఉన్నారన్నారు. తమను ప్రశ్నించే వారిని నిందితులుగా చిత్రీకరించే ప్రభుత్వ ధోరణి ఎంత ప్రమాదకరమైనదో గుర్తించి, పాలకుల విధానాలపై ఉద్యమించాలన్నారు.